రాయపర్తి: సోమనర్సయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, మే 23: పాలకుర్తి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కోల కుమారస్వామి కుమార్తె కోల దివ్య-రాజు, శివరామపురం శివారు సుభాష్‌తండాకు చెందిన బానోత్ జగన్ సమీప బంధువు గారిస్మా-శ్రీకాంత్, గన్నారంలో మహ్మద్ యాకూబ్ కుమారుడు రాయపర్తిలో చిన్నాల యాదగిరి కుమార్తె చిన్నాల ఉమారాణి-రాజు యాదవ్ వివాహాలకు శుక్రవారం ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మొరిపిరాలలో జరిగిన దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన బీఆర్ఎస్ మండల నాయకుడు చిలువేరు సాయి గౌడ్ నివాసంలో జరిగిన విందుకు హాజరయ్యారు. తర్వాత శివరామపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చెడుపాక సోమనర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, లేతాకుల రంగారెడ్డి, పూస మధు, గారె నర్సయ్య, వేణుగోపాల్‌రెడ్డి, చందు సతీశ్‌యాదవ్, కుక్కల భాస్కర్, మహ్మద్ రంజాన్, సుధాకర్, చందు రామ్‌యాదవ్, యాదగిరి, ఉప్పలయ్య, ప్రభాకర్, చెడుపాక కుమారస్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పర్వతగిరి: మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన మండల కోఆప్షన్ మెంబర్ షేక్ నూరోద్దిన్(70) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి గ్రామానికి చేరుకొని నూరోద్దిన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు, కోఆప్షన్ మండల మాజీ సభ్యుడు షేక్ షబ్బీర్ అలీని పరామర్శించారు. దయాకర్‌రావు వెంట పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, నాయకులు దబ్బెట నరేశ్, బాబు, గౌస్‌పాషా, ఇస్మాయిల్, షబ్బీర్, కాజా పాషా ఉన్నారు.

విత్తనాలను బ్లాక్‌లో విక్రయిస్తే చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం ఇస్తున్న తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు

ఖిలావరంగల్, మే 23: కల్తీ విత్తనాలను అరికట్టాలని, నాణ్యమైన విత్తనాలను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల పైడి కోరారు. సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం అదనపు కలెక్టర్ సంధ్యారాణిని కలిసి వినతిపత్రం అందజేశారు. రైతులు వానకాలం పంటల సాగుకు సిద్ధమైనట్లు తెలిపారు. కానీ, ఏటా సీజన్ ప్రారంభంలో విత్తన వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టి నిలువునా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక దిగుబడి ఇచ్చే విత్తనాల కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ప్రధానంగా వరంగల్, నర్సంపేట పట్టణాలను కేంద్రంగా చేసుకొని దళారులు తమ వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని విమర్శించారు. అధికారులు నిఘా పెట్టి కల్తీని అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బొర్ర ఆనంద్, జిల్లా నాయకులు భైరబోయిన ఐలయ్య, శివరాత్రి కుమారస్వామి, గంట శంకరన్న, తల్లి సమ్మన్న పాల్గొన్నారు.

తాటిచెట్లు నరికివేస్తే కఠిన చర్యలు: ఎక్సైజ్ సీఐ

విచారణ చేపట్టిన ఎక్సైజ్ సీఐ స్వరూప

వర్ధన్నపేట, మే 23: గీత కార్మికులకు ఉపాధి కల్పించే తాటి చెట్లను అనుమతి లేకుండా ఎవరైనా నరికివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప హెచ్చరించారు. ఇల్లంద శివారులోని కుమ్మరిగూడెం రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తులు తాటిచెట్లను నరికివేయడంతో గౌడ సంఘం నాయకులు ఎక్సైజ్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఐ గీత కార్మికులతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తాటిచెట్లు నరికిన వారిని గుర్తించడంతోపాటు వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED FEMALE TELECALLERS
jobs Apply Now!
★Urgent Requirement for Female Tele-Callers in Corporate DSA Office Salary+Incentives etc., Job Location: Hanamkonda. Cont: +91 8886426539.
NTW-7713

CHANGE OF NAME
I, NAMPALLI RAJ KUMAR (New Name) R/o H.No. 1-2-128, RahamathNagar, Kazipet, Hanumakonda District-506003, Telangana State, Have Changed my name from NAMPELLY RAJKUMAR (Old Name), To NAMPALLI RAJ KUMAR (New Name) and Solemnly Declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

జీపీవో పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- అభ్యర్థులు గుర్తింపు కార్డు తీసుకురావాలి
- సెంటర్లలో మౌలిక వసతులు కల్పించాలి
- సమీక్షలో కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్: కలెక్టరేట్‌లో పంటల సాగు పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, మే 23: గ్రామపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆమె జీపీవో పరీక్షపై సమీక్షించారు. ఈ నెల 25న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్న జీపీవో పరీక్షకు 198 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు చెప్పారు. వరంగల్‌లోని ఇస్లామియా జూనియర్ కళాశాలలో పరీక్ష ఉంటుందని వెల్లడించారు. అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్‌వోడీ అటెస్ట్ చేయించాలన్నారు. అలాగే, ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలన్నారు. పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడె, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అర్షియా తబస్సుం పాల్గొన్నారు.

ఈ-పాస్ మెషిన్ల ద్వారానే విక్రయించాలి

ఎరువులను ఈ-పాస్ మెషిన్ల ద్వారానే విక్రయించాలని కలెక్టర్ సత్యశారద సూచించారు. శివనగర్‌లోని సాయి కన్వెన్షన్‌లో జిల్లాలోని రిటైల్ ఎరువుల వ్యాపారులకు ఈ-పాస్ మెషిన్లు అందజేశారు. డీలర్లు విధిగా ఎరువుల విక్రయాలను ఈ-పాస్ మెషిన్‌తోనే విక్రయాలు చేపట్టాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు కోరమండల్ లిమిటెడ్ ఉచితంగా అందించిన 171 ఈ-పాస్ మిషన్లను డీలర్లకు పంపిణీ చేశామన్నారు. ఈ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందన్నారు. కార్యక్రమంలో డీఏవో అనురాధ, ఏడీ కె.దామోదర్‌రెడ్డి, ఎంఏవో రవీందర్, టెక్నికల్ ఏవో కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగును విస్తృతం చేయాలి

రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యాన పంటల సాగును విస్తృతం చేయాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. కలెక్టరేట్‌లో ఉద్యానవన శాఖ జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో 2025-26 వార్షిక ప్రణాళిక, వివిధ పథకాల ద్వారా రాష్ట్రస్థాయి నుంచి కేటాయించిన వార్షిక ప్రణాళికను ఆమోదించారు. అనంతరం వివిధ పంటల వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. సంప్రదాయ పంటల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో విజయలక్ష్మి, డీహెచ్‌వో సంగీతలక్ష్మి, జడ్పీసీఈవో రాంరెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి, నాబార్డ్ ఏజీఎం రవి, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న, రాకేశ్, జ్యోతి, తరుణ్, అరుణ, తిరుపతి పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో జాప్యానికి తావొద్దు

నర్సంపేట/ఖానాపురం: ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకూ అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఏవో కృష్ణకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ఉన్నారు. అలాగే, కలెక్టర్ జిల్లా అధికారుల బృందంతో కలిసి ఖానాపురం మండలంలోని ఖానాపురం, బుధరావుపేట, మంగళ వారిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు అభయం ఇచ్చారు. మిల్లర్లు కోతలు విధిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆమె వెంట సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి, ఏవో శ్రీనివాస్ ఉన్నారు.

నేడు విద్యార్థులకు 'స్ఫూర్తి' కార్యక్రమం

సంగెం, మే 23: పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు శనివారం స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగెం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జరిగే సదస్సుకు నేడు ఉదయం 10 గంటలకు విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

గీసుగొండ, మే 23: మండలంలోని ఊకల్ సొసైటీలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ఏవో పి.హరిప్రసాద్‌బాబు తెలిపారు. సొసైటీకి ప్రస్తుతం 50 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు వచ్చాయని, మరో పది రోజుల్లో 200 క్వింటాళ్లు రానున్నాయని పేర్కొన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులను ఏఈవోలకు అందజేయాలన్నారు.

మనస్తాపంతో ఒకరి ఆత్మహత్య

పర్వతగిరి, మే 23: పక్కింటి వారు దొంగతనం మోపడంతో మండలంలోని పెద్దతండాకు చెందిన భూక్యా యాకూబ్(45) మనస్తాపంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు సురేశ్ ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

డ్రంక్‌అండ్‌డ్రైవ్ ఇద్దరికి జైలుశిక్ష

నెక్కొండ, మే 23: డ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో ఇద్దరికి నర్సంపేట స్పెషల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ కె.లక్ష్మీనారాయణ ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. నెక్కొండలో బ్రిడ్జి వద్ద ఈ నెల 21న చేపట్టిన వాహన తనిఖీల్లో మడిపెల్లికి చెందిన ఆంగోత్ నవీన్, గూడూరు మండలం గుండెడుకు చెందిన బోనగిరి నవీన్ మద్యం తాగి పట్టుబడ్డారు. ఈ మేరకు సీడీపీవో పీసీటి.రమేశ్ శుక్రవారం వీరిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా జైలు శిక్ష విధించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నెక్కొండ, మే 23: మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ రాజ్‌కుమార్, ఏవో నాగరాజు, ఏపీఎం శ్రీనివాస్ సందర్శించారు. నెక్కొండలో 38 మెట్రిక్ టన్నులు, చంద్రుగొండలో 20, దీక్షకుంటలో 12, అప్పల్‌రావుపేటలో 27 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు గుర్తించి, బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించేలా చూడాలని ఉన్నతాధికారులకు నివేదించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గిర్మాజీపేట, మే 23: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 10 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య శుక్రవారం మండిబజార్‌లోని తన నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వరాజు శిరీష, గుండేటి నరేంద్రకుమార్, నాయకులు బస్వరాజు శ్రీమాన్, కొరివి పరమేశ్, మాజీ కార్పొరేటర్లు జన్ను అరుణ్, తత్తరి లక్ష్మణ్, బిల్లా శ్రీకాంత్, దామెర సర్వేశం, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గోరంటాల రాజు, తాహెర్, కరాటే ప్రభాకర్, భైరబోయిన చంద్రమౌళి, శ్రీనివాస్, బండ్ల సురేందర్, జింజిరాల వేణు, మార్త ఆంజనేయులు, కొమురయ్య, ఇమ్రాన్, క్యాతం వేణు పాల్గొన్నారు.

గుండెపోటుతో పీఏసీఎస్ మాజీ చైర్మన్ మృతి

సత్యనారాయణ రెడ్డి(ఫైల్)

చెన్నారావుపేట, మే 23: గుండెపోటుతో చెన్నారావుపేట ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి శుక్రవారం మృతి చెందాడు. కొంతకాలంగా అతడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో గుండెపోటుకు గురైన అతడిని దవాఖానకు తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు.

గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర్ గోరక్ష ప్రముఖ్ నాగరాజు

అదనపు కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖిలావరంగల్, మే 23: గోవును జాతీయ ప్రాణిగా ప్రకటిస్తూ బక్రీద్ పండుగ రోజు గోవధ జరగకుండా చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర్ గోరక్ష ప్రముఖ్ నంగునూరు నాగరాజు కోరారు. ఈ మేరకు విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం ఆధ్వర్యంలో గోరక్ష చట్టాలు అమలు చేయాలని కోరుతూ శుక్రవారం వారు ప్రతి గ్రామీణ ప్రాంత అధికారులు, సిటీలో ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్లు, వరంగల్ పోలీస్ కమిషనర్, తహసీల్దార్ కార్యాలయాలు, ప్రభుత్వ వెటర్నటీ డాక్టర్లు, కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. అనుమతి లేకుండా బహిరంగంగా, విచ్చలవిడిగా గోమాంసాన్ని విక్రయిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెలగందుల రాజు, సభ్యులు తాడిశెట్టి శ్రీధర్, ప్రకాండ అధ్యక్షులు ఓం కుమార్, సునంద్ కుమార్, బొమ్మ నాగరాజు, రామానుజన్, అనిశెట్టి రామకృష్ణ, సీతా వెంకటేశ్వర్లు, అనిశెట్టి ధనుష్, దుంపల రోహిత్, సీతా కిషన్, నలుబోలా రవికుమార్, శరవణ్ పాల్గొన్నారు.

దళిత కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం

'నమస్తే' కథనానికి స్పందన

మరమ్మతులు చేస్తున్న అధికారులు

నల్లబెల్లి, మే 23: దళిత కాలనీకి తాగునీటి సరఫరా ప్రారంభమైంది. మండలకేంద్రంలోని దళిత కాలనీకి పైప్‌లైన్ సమస్య ఏర్పడి రెండేళ్ల నుంచి తాగునీటి సరఫరా నిలిసిపోయింది. దీంతో 'నమస్తే తెలంగాణ'లో ఈ నెల 14న 'దళిత కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలి' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో నర్సింహమూర్తి, మిషన్ భగీరథ ఏఈ ప్రభావతి దళితకాలనీని సందర్శించి సమస్యను గుర్తించారు. వెంటనే పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టి కాలనీవాసులకు తాగునీరు అందించాలని కార్యదర్శి ధర్మేందర్‌ను ఆదేశించారు. యుద్ధప్రాదిపదికన పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టి మిషన్ భగీరథ నీటితోపాటు గ్రామ పంచాయతీ తాగునీరు అందించేలా కార్యదర్శి చర్యలు చేపట్టారు. సమస్యను వెలుగులోకి తెచ్చిన 'నమస్తే తెలంగాణ', సమస్యను పరిష్కరించిన అధికారులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

భైరవమూర్తి విగ్రహం తరలింపు

ఉర్సుగుట్ట వద్ద ఉన్న భైరవమూర్తి విగ్రహం

కరీమాబాద్, మే 23: ఇటీవల ఉర్సుగుట్ట వద్ద ధ్వంసమైన భైరవస్వామి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు తీసుకొచ్చారు. దీంతో రాష్ట్రీయ హిందూ పరిషత్, రాష్ట్రీయ సాదు సంరక్షణ పరిషత్ వారు వెళ్లి చూసి పోలీసులు, ఆర్కియాలజీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం వరంగల్ ఏసీపీ నందిరాం ఆధ్వర్యంలో రెవెన్యూ, వరంగల్ మహానగరపాలక సంస్థ, ఆర్కియాలజీ శాఖ సిబ్బంది భైరవమూర్తి విగ్రహాన్ని ఆర్కియాలజీ మ్యూజియానికి తరలించారు. బస్టాండ్ నిర్మాణ పనుల్లో ఈ పురాతన విగ్రహం బయటపడిందని పలువురు చర్చించుకోవడం విశేషం.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

కాశీబుగ్గ, మే 23: ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు మెరుగైన సేవలు అందించాలని జేడీఎం ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని పత్తి, మిర్చి, ఆపరాలు, పల్లి, పసుపు యార్డులను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను తనిఖీ చేసి అధికారులతోపాటు దడువాయిలతో మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరల హెచ్చుతగ్గులకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. యార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్, సెక్యూరిటీ గార్డులు, దడవాయిలకు హాజరు అమలు చేయాలని కార్యదర్శి జి.రెడ్యాను ఆదేశించారు. కార్యక్రమంలో డీడీఎం ఒడితల పద్మావతి, డీఎంవో కలకోట్ల సురేఖ, గ్రేడ్-2 కార్యదర్శులు శ్రీరామోజు రాము, ధన్నపునేని అంజిత్‌రావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది

సీనియర్ జర్నలిస్టుకు పెద్ది పరామర్శ

దుగ్గొండి, మే 23: కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్టు బైగాని వీరస్వామిని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. పెద్ది వెంట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, కాట్ల భద్రయ్య, గుండెకారి రవీందర్, కామిశెట్టి ప్రశాంత్, కూస రాజు, ప్రమోద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న లక్ష్మీకాంతారావు దంపతులు

భవన పునర్నిర్మాణ పనులు ప్రారంభం

పోచమ్మమైదాన్, మే 23: వరంగల్ శ్రీనివాసకాలనీలోని శ్రీశృంగేరి శంకరమఠంలో పునర్నిర్మాణ పనులను మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు దంపతులు శుక్రవారం ప్రారంభించారు. కొత్త భవనం నిర్మించేందుకు ఇటీవల శృంగేరి శంకరమఠం పాత భవనాన్ని కూల్చివేసిన విషయం విదితమే. శృంగేరి శంకరమఠంలో ఉన్న విధంగా నిర్మాణం చేయనున్న భవన సముదాయానికి గతంలో భూమిపూజ చేశారు. ప్రస్తుతం భవన నిర్మాణంలో భాగంగా పునర్నిర్మాణ పనులకు కెప్టెన్ దంపతులు కొబ్బరికాయ కొట్టి ముగ్గు వేసి, మార్కింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డాక్టర్ పోలా నటరాజ్, ప్రధాన అర్చకుడు జోషి పాల్గొన్నారు.

23NSPT02E: మాట్లాడుతున్న కొర్ర గవర్‌సింగ్‌నాయక్

అధికారులు నకిలీ విత్తనాలను అరికట్టాలి

నర్సంపేట, మే 23: అధికారులు నకిలీ విత్తనాలను వెంటనే అరికట్టాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక మండల అధ్యక్షుడు కొర్ర గవర్‌సింగ్‌నాయక్ అన్నారు. పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్లాక్ మార్కెట్‌లో విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీజన్ ప్రారంభం అవుతున్నందున వ్యవసాయ శాఖ, టాస్క్‌ఫోర్స్ అధికారులు ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించాలని కోరారు. కలెక్టర్ స్పందించి కల్తీ, నకిలీ, బ్లాక్ మార్కెట్ విక్రయ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక మండల బాధ్యులు లక్ష్మీనారాయణ, జన్ను రవి, సంగెం మహేందర్, జన్ను శ్రీనివాస్ ఉన్నారు.

తెలుగు పండింట్‌గా నిరుపేద యువకుడు

రాజేందర్

నల్లబెల్లి, మే 23: ఎన్నో కష్టనష్టాకోర్చిన ఓ నిరుపేద యువకుడిని తెలుగు పండిట్ వరించింది. మండలకేంద్రానికి చెందిన ముత్యాల రాజేందర్ 2024 డీఎస్సీకి హాజరై ప్రతిభ కనబర్చాడు. అతడిని రాష్ట్ర ప్రభుత్వం వర్ధన్నపేట మండలం రామ్‌దన్‌తండా ప్రాథమికోన్నత పాఠశాల తెలుగు పండిట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ శుక్రవారం అతడికి నియామక పత్రం అందజేశారు. ఇదేరోజు రాజేందర్ విధుల్లో చేరాడు. కాగా, నిరుపేద కుటుంబంలో జన్మించిన రాజేందర్ మొక్కవోని ధైర్యంతో చదువుపై శ్రద్ధ కనబర్చాడు. చివరకు అనుకున్న లక్ష్యాన్ని సాధించి యువకులకు ఆదర్శంగా నిలిశాడు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

గీసుగొండ/రాయపర్తి, మే 23: మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సఖీ సెంటర్ నిర్వాహకులు తిరుమల, స్వప్న అన్నారు. మండలంలోని కొమ్మాల, సూర్యతండా, విశ్వనాథపురంలో శుక్రవారం సఖీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, పిల్లలకు సమస్యలు ఉంటే 1098, 100, 181, 14567, 1930 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. అలాగే, రాయపర్తి మండలకేంద్రంలోని స్నేహ గ్రామైక్య సంఘం సభ్యులతోపాటు కిశోర బాలికలకు అవగాహన కల్పించారు.

బల్దియా అధికారుల నిర్లక్ష్యం

- ప్రజాధనం దుర్వినియోగం
- రూ. 3 వేలు ఖర్చయ్యే చోట రూ. 28,600 అద్దె చెల్లిస్తున్న వైనం
- ట్రాక్టర్‌కు రిపేర్ చేయించని ఆఫీసర్లు

బల్దియా కార్యాలయం ఎదుట ప్రభుత్వ ట్రాక్టర్‌కు మరమ్మతు చేయిస్తున్న కార్పొరేటర్ సురేశ్ జోషి

వరంగల్, మే 23: బల్దియా అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నది. రెండు రోజుల్లో రిపేర్ చేయించాల్సిన వాహనాలను రోజుల తరబడి వెహికల్ షెడ్‌లో ఉంచి చోద్యం చూస్తున్నారు. చెత్త సేకరణ ట్రాక్టర్‌కు మైనర్ రిపేర్ వస్తే దాన్ని పక్కన పెట్టి ప్రైవేట్ ట్రాక్టర్‌ను అద్దెకు తీసుకొని చెత్త సేకరిస్తున్నారు. 13వ డివిజన్‌లో చెత్త సేకరణ ట్రాక్టర్ రిపేర్ రావడంతో అధికారులు అద్దె ట్రాక్టర్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ట్రాక్టర్‌ను వెహికిల్ షెడ్‌కు తరలించారు. రెండు రోజుల్లో మరమ్మతులు చేస్తామని చెప్పిన అధికారులు పది రోజులైనా ర